

24వ వర్ధంతి

మంచితనానికి మారుపేరుగా నిలిచి,
మా అందరి హృదయాలలో
చెరగని ముద్రవేసుకుని
మీరు దైవసన్నిధికి చేరి 24 సం॥లు
గడిచినను మీ జ్ఞాపకాలు
మరువలేకున్నాము
మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని
భగవంతుని ప్రార్థిస్తూ..

శ్రీ యాపగుంటి రెడ్డెన్న
Retd. H.M.
(మరణం: 12-07-2001)

భార్య: ఆర్.ఎన్.సరస్వతమ్మ,
రిటైర్డ్ టీచర్
మరియు కుటుంబసభ్యులు

బీవీఎస్సీ విద్యార్థులు పశువైద్య కళాశాలలకు బదిలీ

తిరుపతి (వ్యవసాయం), న్యూస్‌టుడే: పాడిరైతుల సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన శ్రీవేంకటేశ్వర పశువైద్య వర్సిటీ ఐదేళ్ల వైకాపా పాలనలో అస్తవ్యస్తంగా మారింది. గత పాలకుల తీరుతో విజయనగరం జిల్లా గరివిడిలో మంజూరు చేసిన పశువైద్య కళాశాల విద్యార్థుల పరిస్థితి ఇప్పుడు అగమ్యగోచరంగా మారింది. 2021లో భారత పశువైద్య మండలి(వీసీఐ) నిబంధనలకు విరుద్ధంగా ఎటువంటి అనుమతులు లేకుండా ప్రారంభించి ప్రవేశాలు కల్పించిన వైకాపా ప్రభుత్వ ఆనాలోచిత నిర్ణయంతో ఇప్పటికీ తుది అనుమతులు లభించలేదు. దీంతో 2021లో కళాశాలలో ప్రవేశాలు పొంది ప్రస్తుతం బీవీఎస్సీ(ఏహెచ్) నాలుగో సంవత్సరం చదువుతున్న 69 మంది విద్యార్థులను అక్కడి నుంచి తిరుపతి, కృష్ణా జిల్లా గన్నవరం, కడప జిల్లా ప్రొద్దుటూరు పశువైద్య కళాశాలలకు బదిలీ చేశారు.

పర్యాటకం.. అభివృద్ధి సాకారం

◆ వడమాలపేటలో 12.7 ఎకరాల కేటాయింపు ◆ ఫైవ్‌స్టార్ రిసార్ట్ నిర్మాణానికి శ్రీకారం

అంజేరమ్మ కనుమ వద్ద కేటాయించిన భూమి ఇదే

పుత్తూరు, న్యూస్‌టుడే: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక పర్యాటక రంగాన్ని పట్టాలెక్కించింది.. గత ఐదేళ్ల వైకాపా పాలనలో పర్యాటక రంగాన్ని నీరుగార్చింది.. జిల్లాలోని నగరి నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించిన మాజీ వైకాపా ప్రజాప్రతినిధి మంత్రిగా పనిచేసినా జిల్లాలోని పర్యాటక రంగానికి ఒరిగింది శూన్యం.. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పర్యాటక రంగ అభివృద్ధికి ఒడిఒడిగా అడుగులు పడుతున్నాయి.. దీనిలో భాగంగానే వడమాలపేట మండలం ఎస్వీపురం వద్ద పర్యాటక రంగానికి 12.70 ఎకరాల భూమిని కేటాయించడం గమనార్హం.

తిరుపతి జిల్లా వడమాలపేట మండలాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేయాలని కూటమి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది. తిరుపతి-చెన్నై జాతీయ రహదారి పుత్తూరు వద్ద గతంలో తెదేపా హయాంలో పున్నమి రిసార్ట్స్ పర్యాటకశాఖ ఆధ్వర్యంలో నిర్మించి ప్రారంభించారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలోనే ఆ రిసార్ట్స్ ఆదాయ పరంగా అభివృద్ధి చెందింది. 2010లో తిరుపతి-చెన్నై రోడ్డు విస్తరణలో కొంత భాగంగా తొలగించారు. అనంతరం మూసివేశారు. తెదేపా హయాంలో ప్రైవేటుకు లీజుకిచ్చారు. అయినా ఆశించిన స్థాయిలో నడవలేదు. తిరుపతి-చెన్నై మధ్య భక్తులు, పర్యాటకులు సేద తీరేందుకు సౌకర్యవంతమైన హోటళ్లు లేవు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం అంజేరమ్మ కనుమ వద్ద ఫైవ్ స్టార్ రిసార్ట్ ఏర్పాటు చేస్తే అటు భక్తులకు, ఇటు పర్యాటకులకు, వివిధ ప్రాంతాల నుంచి పిల్లలతో వచ్చి గడిపేందుకు అనువుగా ఉంటుందని ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం పర్యాటకశాఖను ఆదేశించడంతో అధికారులు సైతం పరిశీలించారు. ఆపై పర్యాటకశాఖకు భూమి కేటాయించారు.

మంత్రివర్గ ఆమోదం.. వడమాలపేట మండలం ఎస్వీపురం సమీపంలో అంజేరమ్మ కనుమ వద్ద సర్వే నంబరు 428/2లో 30 సెంట్లు, 428/3లో 12.40 ఎకరాలతో కలిపి 12.70 ఎకరాలు కేటాయించారు. ఈ భూమిని ఆంధ్రప్రదేశ్ టూరిజం అథారిటీ, విజయవాడ పర్యాటక మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాజెక్టు బదలాయిస్తూ మంత్రివర్గం ఆమోదం తెలిపింది. తాజాగా భూమిని కేటాయిస్తూ ఉత్తర్వులిచ్చారు.

ప్రైవేటు సంస్థ ద్వారా అభివృద్ధి.. అంజేరమ్మ కనుమ వద్ద ప్రైవేటు సంస్థకు లీజు పద్ధతిన భూమి అప్పగించనుంది. తద్వారా స్థానికంగా నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు దక్కే అవకాశం ఉంది. త్వరలోనే విధివిధానాలు ఖరారయ్యే అవకాశాలు ఉన్నాయి.

యువతకు ఉద్యోగావకాశాలు.. అంజేరమ్మ కనుమ వద్ద పర్యాటకశాఖ రిసార్ట్స్ నిర్మించడం వల్ల స్థానికంగా యువతకు ఉద్యోగావకాశాలు లభిస్తాయి. పర్యాటకంగా అభివృద్ధి చెందుతుంది. కూటమి ప్రభుత్వం ఒక్కో రంగాన్ని ఒక్కో ప్రాంతంలో అభివృద్ధికి చర్యలు చేపడుతోంది. ఇది ఎంతో శుభపరిణామం.

- గాలి భానుప్రకాష్, ఎమ్మెల్యే, నగరి

SHRIRAM Finance

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

పరిపాలనా కార్యాలయం: లెవెల్-3, వాక్‌హార్ట్ టవర్స్, ఈస్ట్ వింగ్, సి-2 బ్లాక్, బాంద్రా కుర్లా కాంప్లెక్స్ (బాంద్రా ఈస్ట్), ముంబయి - 400051. ఫోన్: 022-4241 0400, 022-4060-3100 వెబ్‌సైట్: www.shriramfinance.in/auction రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై- 600032. అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ : డి.నెం.14/16, 1వ అంతస్తు, ఐమాక్ రోడ్డు, గూడూరు, తిరుపతి జిల్లా 524101 & శాఖ కార్యాలయం: గూడూరు

స్థిరాస్తులు అమ్మకము కొరకు ఈ-వేలం ప్రకటన

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 యొక్క రూల్ 9(1)లో పొందుపరిచిన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2022 ప్రకారం **తేది: 12.02.2025న జారీ చేసిన ఉద్దేశిత అమ్మకం ప్రకటన** జారీ చేసిన గడువు ముగిసిన అనంతరం జారీ చేస్తున్న స్థిరాస్తుల అమ్మకం ఈవేలం నోటీసు. [illegible] సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 - చట్టంలోని 54/2002 క్రింద 8(6)తో పఠించబడే సెక్షన్ 13(8) క్రింద [illegible] ఈ ఈ-వేలం అమ్మకం నోటీసు జారీ చేయబడినది. ఈ నోటీసు రుణగ్రహీతలు/ గ్యారంటార్లు / తనఖాదారులు / సహ-రుణగ్రహీతలు/ కో-అప్లికెంట్లకు తెలియజేయడమైనది. ఇందుమూలముగా 1) కుడిరి రామకృష్ణ, తండ్రి గున్నయ్య, డి.ఆర్. పేట, తడ కండ్రిగ, తడ మండలం, నెల్లూరు జిల్లా - 524401 2) కుడిరి శోభారాణి, భర్త కె.రామకృష్ణ డి.నెం.3-4, ఎంఆర్‌పి. ఆఫీస్ దగ్గర, బోడిలింగాలపాడు, తడ కండ్రిగ తడ మండలం, నెల్లూరు జిల్లా - 524401 3) మీజూరి సుధీర్ కుమార్ తండ్రి మీజూరి వెస్లీ, డి.నెం.2-72, కుడిరి గ్రామం & పోస్ట్, సూళ్లూరుపేట మండలం, నెల్లూరు జిల్లా - 524121

1) మేము మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్" గా పిలువబడే ఎన్‌సిఎల్‌టి బ్రాంచ్-2, చెన్నై, తేది: 09.11.2022, సిపి 69-76 ఆఫ్ 2022 యొక్క ఉత్తర్వుల ప్రకారం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్ విలీనమైనది మరియు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్ గా మార్చబడినది) మరియు ఆ తర్వాత (30-11-2022న తేదిన కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వ శాఖ లేఖ) ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా తిరిగి పేరు పెట్టుటకు ఆమోదం పొందిన మేము కంపెనీల చట్టం 2013 క్రింద రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా వద్ద నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీగా రిజిస్టర్ కంపెనీ అయి ఉన్నామని మీకు తెలియజేయడమైనది. **జోనల్ కార్యాలయం/బ్రాంచ్ కార్యాలయం: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, డి.నెం.9/113, పెద్దకాళ, సాయి వీధి, సూళ్లూరుపేట, తిరుపతి జిల్లా - 524121 మరియు శాఖ కార్యాలయం : సూళ్లూరుపేట (ఇకపై కంపెనీ / లెండర్ గా వ్యవహరించబడును)** కలిగి ఉన్న మేము ఈ నోటీసు జారీ చేస్తున్నాము.

2) సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (ఇకపై సర్ఫేసి చట్టంగా వ్యవహరించబడుతుంది) లోని సెక్షన్ 13(2) క్రింద మేము **తేది: 09.06.2023న** జారీ చేసిన డిమాండ్ నోటీసు సూచిస్తూ మీ యొక్క రుణఖాతా నెం.**SLRPTTF2102270002** లోని శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారిచే సౌకర్యం క్రింద మంజూరు చేయబడిన మొత్తమును అనగా బకాయి మొత్తం **రూ. 29,39,815/- (అక్షరాల ఇరవై తొమ్మిది లక్షల ముప్పై తొమ్మిది వేల ఎనిమిది వందల పదిహేను రూపాయలు మాత్రమే)** మరియు తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర వ్యయాలను మొత్తమును ఈ నోటీసు ప్రచురించిన 60 రోజులలోపు చెల్లించాలని మిమ్మల్ని కోరియున్నాము. అప్పటి నుండి మీరు డిమాండ్ చేసిన మొత్తమును చెల్లించడంలో నిర్లక్ష్యం వహించి విఫలమైనారు.

3) తదుపరిగా సెక్యూర్డ్ క్రెడిటర్ **తేది: 08.10.2023** న తేదిన సెక్షన్ 13(4) క్రింద నోటీసు జారీ చేసినారు. సెక్యూర్డ్ క్రెడిటర్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న అధీకృత అధికారి వారు నోటీసులో ఇప్పటికే భౌతికంగా తేది 22.11.2024న అధీకృత అధికారి వారి స్వాధీనంలో స్వాధీనం చేసుకున్నారు. సెక్యూర్డ్ క్రెడిటర్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న అధీకృత అధికారి వారు నోటీసులో ఇప్పటికే స్వాధీనం చేసుకున్నారని మరియు ఇక్కడ మీకు తెలియజేస్తూ సర్ఫేసి చట్టం మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నిబంధనల ప్రకారం అన్ని ఆవశ్యకతలను పాటించడమైనది మరియు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ ఇక్కడ వివరించిన విధంగా చట్టం మరియు నియమ నిబంధనల ప్రకారం బహిరంగ వేలం మరియు/లేదా టెండర్ పద్ధతిలో స్థిరాస్తుల విక్రయించాలని ప్రతిపాదించింది. ఈ నోటీసు ప్రచురించిన 30 రోజుల అనంతరం చట్టంలోని నియమ నిబంధనల ప్రకారం **తేది: 09.06.2023న** జారీ చేసిన డిమాండ్ నోటీసులో నోటిఫై చేయబడిన మొత్తము అనగా **రూ. 29,39,815/- (ఇరవై తొమ్మిది లక్షల ముప్పై తొమ్మిది వేల ఎనిమిది వందల పదిహేను రూపాయలు మాత్రమే)** మరియు తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర వ్యయాలను మొత్తమును రాబట్టుకునేందుకు "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడే & అక్కడ ఏమి ఉన్నది అదే" అను పద్ధతిలో పబ్లిక్ ఈవేలం ద్వారా ఆన్‌లైన్‌లో విక్రయించబడుతుంది.

రుణగ్రహీత / సహరుణగ్రహీత/ గ్యారంటీ దారుల/ తనఖాదారులపేర్లు	13(2) డిమాండ్ నోటీసు తేది & బకాయి మొత్తం	స్వాధీనం చేసుకున్న తేది	స్థిరాస్తి వివరములు	ధరావత్తు చెల్లింపు బ్యాంకు ఖాతా వివరాలు	ఈవేలం తేది & సమయం	సంప్రదించాల్సిన వ్యక్తి & ఆస్తి తనిఖీ తేది
1) కుడిరి రామకృష్ణ, తండ్రి గున్నయ్య, డి.ఆర్. పేట, తడ కండ్రిగ, తడ మండలం నెల్లూరు జిల్లా - 524401 2) కుడిరి శోభారాణి, భర్త కె.రామకృష్ణ డి.నెం.3-4, ఎంఆర్‌పి. ఆఫీస్ దగ్గర, బోడిలింగాలపాడు, తడ కండ్రిగ తడ మండలం, నెల్లూరు జిల్లా - 524401 3) మీజూరి సుధీర్ కుమార్ తండ్రి మీజూరి వెస్లీ, డి.నెం.2-72, కుడిరి గ్రామం & పోస్ట్, సూళ్లూరుపేట మండలం, నెల్లూరు జిల్లా - 524121	చెల్లించవలసిన బకాయి మొత్తం రూ.29,39,815/- - (ఇరవై తొమ్మిది లక్షల ముప్పై తొమ్మిది వేల ఎనిమిది వందల పదిహేను రూపాయలు మాత్రమే) + తదుపరి వడ్డీ + ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క రుణ ఖాతా నెం. SLRPTTF210 2270002 క్రింద గల బకాయి డిమాండ్ నోటీసు తేది: 09.06.2023	22.11.2025 భౌతిక స్వాధీనం బాకీల్లు రుణభారాలు తెలియవు	శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా, గూడూరు రిజిస్ట్రేషన్ జిల్లా, సూళ్లూరుపేట సబ్ జిల్లా, తడ రెవిన్యూ మండలం, తడ కండ్రిగ గ్రామ పంచాయతీ, తడ కండ్రిగ గ్రామ సత్తం, సంజీవనగర్ కాలనీ ఏరియా, సర్వేనెం.186 లో ఎ.0.10 సెంట్లు లేదా 484 చ.గ.ల స్థలం మరియు ఇందున నిర్మించిన డి.నెం.3-4 గల స్లాబ్ బిల్డింగ్ మరియు కరెంటు సర్వీస్ నెం.914తో సహా. హద్దులు: తూర్పు: గ్రామ పంచాయతీ రోడ్డు, పడమర: కొండా సాలమన్ ఖాళీ స్థలం, ఉత్తరం: కొండా కుమార్ ఖాళీ స్థలం, దక్షిణం: ఇల్లు మరియు కుడిరి సుబ్రమణ్యం ఖాళీ స్థలం మరియు ఇల్లు. ఈ హద్దుల మధ్య ఖాళీ స్థలం పూర్తి విస్తీర్ణం 4356 చ.అ. లేదా 484 చ.గ. లేదా 404.624 చ.మీ. లేదా 60 అంకణములు36 చ.అ. మరియు ఇందున నిర్మించిన స్లాబ్ బిల్డింగ్ యొక్క కొలతలు: 26×26అ. = 676చ.అ., ద్వారములు, ద్వారబంధనములు , కిటికీలు ఎలక్ట్రిసిటీ కనెక్షన్, బాత్‌రూమ్, లెట్రిన్, మెట్లు తదితరాలతో సహా.	"శ్రీరామ్‌ఫైనాన్స్ లిమిటెడ్" బ్యాంక్ పేరు: యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, శాఖ: బాంద్రా కుర్లా కాంప్లెక్స్, ముంబయి - 400710, ఖాతానెం. 230010200 005265, IFSC Code : UTIB 0000230	18.08.2025 ఉ.11గంIIల నుండి మ.1.00గంIIల వరకు	శ్రీ వి.శ్రీనివాసులు, సెల్: 7013073475 శ్రీ ఎస్.వి.సుబ్బయ్య సెల్:87909 64446, కస్టమర్‌కేర్ నెంబరు : 022-40081572 ఆస్తుల పరిశీలన తేది : 08.08.2025 ఉ.11గంIIల నుండి సా.5.00 గంIIల మధ్య కస్టమర్‌కేర్ నెంబరు : 022-40081572 ఆస్తుల పరిశీలన తేది : 08.08.2025 ఉ.11గంIIల నుండి సా.5.00 గంIIల మధ్య

రుణగ్రహీతలు/ తనఖాదారులు/ గ్యారంటీదారులకు ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా పైన తెలిపిన బకాయి మొత్తమును వడ్డీతోపాటు ఖర్చులతో కలిపి ఇ-వేలము తేదికి ముందు అనగా **18.08.2025** లోపు చెల్లించవలెను. లేనిచో ఆస్తిని వేలం ద్వారా విక్రయించి బకాయిని వడ్డీ మరియు ఖర్చులతో రాబట్టుకొనబడును. ఆసక్తి గల బిడ్డర్లు లాగిన్ ఐడి & పాస్‌వర్డ్ ఏర్పాటు చేయడంలో, బిడ్ సమర్పణలో, ఈ బిడ్డింగ్ ప్రక్రియలో సహాయం కొరకు **మెస్సర్స్ శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా లిమిటెడ్, అనద్‌ఖాన్, సెల్: 7128695102, గౌరవ్ సంజూద్రి, సెల్: 98339229415** గౌరవ్ సంజూద్రి ఈమెయిల్ **<gaurav.s@samil.in>** మరియు ఆస్తి సంబంధిత వివరాలకై **అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, శ్రీ వి.శ్రీనివాసులు సెల్: +91 7013073475** సంప్రదించగలరు. అధీకృత అధికారి ఏ బిడ్డు అయినా లేక అన్ని బిడ్లను ఏ కారణము తెలుపకనే తిరస్కరించుటకు అధికారము కలిగి వున్నారు. ఆన్‌లైన్ వేలము టెండరు సమర్పణ/ బిడ్ ఫారం కొరకు/ టెండరు ఓపెన్ రియు వేలము కొరకు వెబ్‌సైట్ **https://eauctions.Samil.in/home**ను చూడగలరు. పూర్తి నియమ నిబంధనల కొరకు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వెబ్‌సైట్‌లో తెలుపబడిన లింకు **https://www.shriramfinance.in/auction** ను చూడగలరు.

ప్రదేశము: సూళ్లూరుపేట.తేది:11.07.2025

సం// అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

ఉపాధి కల్పన.. సామాజిక భద్రతకు ఈఎల్ఐ

తిరుపతి(నేరవిభాగం): తయారీ రంగానికి ప్రోత్సాహకం.. అన్ని రంగాల్లో ఉపాధి కల్పన మెరుగుతోపాటు సామాజిక భద్రత లక్ష్యంగా ఉపాధి ఆధారిత ప్రోత్సాహక(ఈఎల్ఐ) పథకం పనిచేస్తోందని తిరుపతి ప్రాంతీయ పీఎఫ్ కమిషనర్-2 సతీష్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక పీఎఫ్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 'మొదటిసారి ఉద్యోగంలో చేరిన వారికి నెల వేతనం (రూ.15 వేల వరకు) ప్రోత్సాహకరంగా అందిస్తారు. ఆరు నెలల సర్వీసులో మొదటిసారి, ఏడాది పూర్తయ్యాక రెండో విడత సొమ్ము జమ చేస్తారు. పొదుపు అలవాట్లు పెంపొందించేందుకు నిర్ణీత కాలానికి డిపాజిట్ చేస్తారు. నెలకు రూ.లక్ష వేతనం పొందే ఉద్యోగులు అర్హులుగా నిర్ణయించారు. ఉద్యోగాలు కల్పించేలా అన్ని రంగాల్లోని యాజమాన్యాలకు రెండేళ్ల పాటు ప్రోత్సాహకాలను కేంద్ర ప్రభుత్వం అందిస్తోంది. తయారీ రంగానికి చెందిన యాజమాన్యాలకు మరో రెండేళ్లు ప్రోత్సాహకాలిస్తుంది. ఆరు నెలల నిరంతర ఉపాధి కోసం యాజమాన్యాలకు రెండేళ్లపాటు నెలకు రూ.3 వేలు ప్రోత్సాహకంగా అందిస్తోంది. ఈపీఎఫ్ఓలో నమోదు చేసుకున్న సంస్థలు 2-5 మందికి తప్పనిసరిగా ఆరు నెలల నిరంతర ఉద్యోగం కల్పించాలి. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకం గురించి ఉద్యోగులు, తయారీ సంస్థలు అవగాహన పొందాల'ని కోరారు.

ఫీజురీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

తిరుపతి(నగరం): విద్యార్థులకు ఫీజురీయింబర్స్‌మెంట్‌ను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బండి చలపతి డిమాండ్ చేశారు. శుక్రవారం తిరుపతి కలెక్టరేట్ ఎదుట ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి కలెక్టర్ వెంకటేశ్వర్‌కు వినతిపత్రం అందజేశారు.

29న ఐసర్‌లో జాతీయ సదస్సు

ఏర్పేడు: తిరుపతి భారతీయ విజ్ఞాన శిక్షణా పరిశోధన సంస్థ (ఐసర్) కెమిస్ట్రీ ఫర్ సస్టైనబులిటీ, టుడే అండ్ టుమారో (సీఎస్‌టీటీ-2025) అంశంపై జాతీయ స్థాయి సదస్సు నిర్వహించనుంది. ఈ నెల 29, 30న జరిగే ఈ సదస్సుకు పెద్ద ఎత్తున శాస్త్రవేత్తలు, విద్యావేత్తలు, పారిశ్రామికవేత్తలు హాజరుకానున్నారని ఐసర్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎస్.భట్టాచార్య శుక్రవారం తెలిపారు. గ్రీన్ కెమిస్ట్రీలో ఇటీవల కాలంలో సాధించిన పురోగతిని ప్రదర్శిస్తారు. అంతే కాకుండా ప్రస్తుత పర్యావరణంలో ఎదురయ్యే సవాళ్లకు వినూత్న రసాయన పరిష్కారాలు, స్థిరమైన సాంకేతికతలతో పరిష్కరించే అంతర విభాగ పరిశోధనల గురించి చర్చించనున్నారు. ఈ సదస్సు బ్రిడ్జి రీసెర్చ్, రియల్ వరల్డ్ అప్లికేషన్‌కు డిసిప్లినరీ సహకారానికి ఉపయోగపడుతుందని డైరెక్టర్ వివరించారు.

విద్యుత్తు ఏఈపై వేటు

బీఎన్‌కండ్రిగ: విధుల్లో అలసత్వం వహించిన విద్యుత్తు ఏఈ చలపతిపై ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చర్యలు తీసుకున్నట్లు ఏడీఈ సుధాకర్ శుక్రవారం తెలిపారు. బీఎన్‌కండ్రిగలో ఏఈగా విధులు నిర్వర్తిస్తున్న ఆయన 33 కేవీ లైను మరమ్మతు పనులు సక్రమంగా నిర్వహించలేదన్నారు. రైతులకు సక్రమంగా విద్యుత్తు పంపిణీ చేయకపోవడం, సమస్యలపై స్పందించకపోవడం, విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతున్నా పట్టించుకోలేదు. దీనిపై వినియోగదారులు నేరుగా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారన్నారు. దీంతో ఎస్ఈ సురేంద్రనాయుడు ఆదేశాల మేరకు ఆయన్ను విధుల నుంచి తప్పించి ఎస్ఈ కార్యాలయానికి పంపినట్లు తెలిపారు.

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..

బలిజ కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు బలిజ కుల అవివాహిత వధూవరులకు
ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి', బలిజ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. తిరుపతి, దేవేంద్ర థియేటర్ రోడ్డు, రైల్వే కాలనీలోని ఈనాడు కార్యాలయం వేదికగా నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురు చూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (శనివారం, జులై 12న), రేపు (ఆదివారం, జులై 13న) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

ఈ ఆషాఢంలో ఉచితంగా ప్రొఫైల్ నమోదు చేసుకున్న వారికి ప్రత్యేక ఆఫర్లు అందుబాటులో ఉన్నాయి.

మరిన్ని వివరాలకు
91547 72006
80080 02165
ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు

- ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ వాట్సప్ ద్వారా చేసుకోవచ్చు. అందుకు వధూవరుల బయోడేటా & ఫోటోలను పక్కన తెలిపిన వాట్సాప్ నంబర్లకు పంపవచ్చు. క్యూఆర్‌కోడ్ స్కాన్ చేసి వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేసుకోవచ్చు.

ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్
రీజనల్ ఆఫీస్, తిరుపతి. ఫోన్ నెం. 0877-2221464

అద్దెకు/ లీజుకు భవనము కావలెను

మా గాజులమండ్యం శాఖను నూతన భవనంలోకి మార్చుటకు గాను అద్దె/లీజు ప్రాతిపదికన గ్రౌండ్ ఫ్లోర్‌లో పార్కింగ్ వసతులతో కూడిన 1500 చ.అ.ల వరకు కార్పెట్ ఏరియా గల భవనం కావలెను. ఆసక్తి గల వారు **తేది.25-07-2025 మధ్యాహ్నం 3 గంటల లోపు** దరఖాస్తు ఫారములు పంపవలెను.

పూర్తి వివరములకు బ్యాంకు వెబ్‌సైట్ **www.iob.in** లేదా మా గాజులమండ్యం బ్రాంచ్, బ్రాంచ్ మేనేజర్: **89259 50700** ను సంప్రదించగలరు.

సం/- చీఫ్ రీజనల్ మేనేజర్

ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్
రీజనల్ ఆఫీస్, తిరుపతి. ఫోన్ నెం. 0877-2221464

అద్దెకు/ లీజుకు భవనము కావలెను

మా **రేణిగుంట** శాఖను నూతన భవనంలోకి మార్చుటకు గాను అద్దె/లీజు ప్రాతిపదికన గ్రౌండ్ ఫ్లోర్‌లో పార్కింగ్ వసతులతో కూడిన 1800 చ.అ.ల వరకు కార్పెట్ ఏరియా గల భవనం కావలెను. ఆసక్తి గల వారు **తేది.25-07-2025 మధ్యాహ్నం 3 గంటల లోపు** దరఖాస్తు ఫారములు పంపవలెను.

పూర్తి వివరములకు బ్యాంకు వెబ్‌సైట్ **www.iob.in** లేదా మా రేణిగుంట బ్రాంచ్, బ్రాంచ్ మేనేజర్: **89259 50155** ను సంప్రదించగలరు.

సం/- చీఫ్ రీజనల్ మేనేజర్

SHRIRAM Finance

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

పరిపాలనా కార్యాలయం: లెవెల్-3, వాక్‌హార్ట్ టవర్స్, ఈస్ట్ వింగ్, సి-2 బ్లాక్, బాంద్రా కుర్లా కాంప్లెక్స్ (బాంద్రా ఈస్ట్), ముంబయి - 400051. ఫోన్: 022-4241 0400, 022-4060-3100 వెబ్‌సైట్: www.shriramfinance.in/auction రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై- 600032. అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ : డి.నెం.14/16, 1వ అంతస్తు, ఐమాక్ రోడ్డు, గూడూరు, తిరుపతి జిల్లా 524101 & శాఖ కార్యాలయం: గూడూరు

స్థిరాస్తులు అమ్మకము కొరకు ఈ-వేలం ప్రకటన

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 యొక్క రూల్ 9(1)లో పొందుపరిచిన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2022 ప్రకారం **తేది: 17.05.2025న జారీ చేసిన ఉద్దేశిత అమ్మకం ప్రకటన** జారీ చేసిన గడువు ముగిసిన అనంతరం జారీ చేస్తున్న స్థిరాస్తుల అమ్మకం ఈవేలం నోటీసు. దిగువ తెలిపిన వారందరూ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 - చట్టంలోని 54/2002 క్రింద 8(6)తో పఠించబడే సెక్షన్ 13(8) క్రింద [illegible] ఈ ఈ-వేలం అమ్మకం నోటీసు జారీ చేయబడినది. ఈ నోటీసు రుణగ్రహీతలు/ గ్యారంటార్లు / తనఖాదారులు / సహ-రుణగ్రహీతలు/ కో-అప్లికెంట్లకు తెలియజేయడమైనది. ఇందుమూలముగా 1) **మదన్‌కుమార్ లక్ష్మణ్** తండ్రి లక్ష్మణ్, అరంబాకం, ఎగువమిట్ట, గుమ్మిడిపూండి, తిరువళ్ళూరు, తమిళనాడు - 601201 2) **మదన్ ఆనంది** భర్త మదన్‌కుమార్ లక్ష్మణ్, అరంబాకం, ఎగువమిట్ట, గుమ్మిడిపూండి, తిరువళ్ళూరు, తమిళనాడు - 601201 (గ్యారంటార్) 3) ఎస్.వివేక్ తండ్రి శ్రీధరన్ అరంబాకం, ఎగువమిట్ట, గుమ్మిడిపూండి, తిరువళ్ళూరు, తమిళనాడు - 601201 (గ్యారంటార్)

1) మేము మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్" గా పిలువబడే ఎన్‌సిఎల్‌టి బ్రాంచ్-2, చెన్నై, తేది: 09.11.2022, సిపి 69-76 ఆఫ్ 2022 యొక్క ఉత్తర్వుల ప్రకారం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్ విలీనమైనది మరియు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్ గా మార్చబడినది) మరియు ఆ తర్వాత (30-11-2022న తేదిన కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వ శాఖ లేఖ) ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా తిరిగి పేరు పెట్టుటకు ఆమోదం పొందిన మేము కంపెనీల చట్టం 2013 క్రింద రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా వద్ద నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీగా రిజిస్టర్ కంపెనీ అయి ఉన్నామని మీకు తెలియజేయడమైనది. **జోనల్ కార్యాలయం/బ్రాంచ్ కార్యాలయం: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, డి.నెం.9/113, పెద్దకాళ, సాయి వీధి, సూళ్లూరుపేట, తిరుపతి జిల్లా - 524121 మరియు శాఖ కార్యాలయం : సూళ్లూరుపేట** (ఇకపై కంపెనీ / లెండర్ గా వ్యవహరించబడును) కలిగి ఉన్న మేము ఈ నోటీసు జారీ చేస్తున్నాము.

2) సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (ఇకపై సర్ఫేసి చట్టంగా వ్యవహరించబడుతుంది) లోని సెక్షన్ 13(2) క్రింద మేము **తేది: 03.09.2022** న జారీ చేసిన డిమాండ్ నోటీసు సూచిస్తూ మీ యొక్క రుణఖాతా నెం.**SLRPTTF2103020002** లోని శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారిచే సౌకర్యం క్రింద మంజూరు చేయబడిన మొత్తమును అనగా బకాయి మొత్తం **రూ.1,69,90,303/- (ఒక కోటి అరవై తొమ్మిది లక్షల తొంబై వేల మూడు వందల మూడు రూపాయలు మాత్రమే)** మరియు తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర వ్యయాలను మొత్తమును ఈ నోటీసు ప్రచురించిన 60 రోజులలోపు చెల్లించాలని మిమ్మల్ని కోరియున్నాము. అప్పటి నుండి మీరు డిమాండ్ చేసిన మొత్తమును చెల్లించడంలో నిర్లక్ష్యం వహించి విఫలమైనారు.

3) తదుపరిగా సెక్యూర్డ్ క్రెడిటర్ **తేది: 16.11.2022** న తేదిన సెక్షన్ 13(4) క్రింద నోటీసు జారీ చేసినారు. సెక్యూర్డ్ క్రెడిటర్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న అధీకృత అధికారి వారు నోటీసులో ఇప్పటికే స్వాధీనం చేసుకున్నారని మరియు ఇక్కడ మీకు తెలియజేస్తూ సర్ఫేసి చట్టం మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నిబంధనల ప్రకారం అన్ని ఆవశ్యకతలను పాటించడమైనది మరియు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ ఇక్కడ వివరించిన విధంగా చట్టం మరియు నియమ నిబంధనల ప్రకారం బహిరంగ వేలం మరియు/లేదా టెండర్ పద్ధతిలో స్థిరాస్తుల విక్రయించాలని ప్రతిపాదించింది. ఈ నోటీసు ప్రచురించిన 30 రోజుల అనంతరం చట్టంలోని నియమ నిబంధనల ప్రకారం **తేది: 03.09.2022**న జారీ చేసిన డిమాండ్ నోటీసులో నోటిఫై చేయబడిన మొత్తము అనగా **రూ.1,69,90,303/- (ఒక కోటి అరవై తొమ్మిది లక్షల తొంబై వేల మూడు వందల మూడు రూపాయలు మాత్రమే)** మరియు తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర వ్యయాలను మొత్తమును రాబట్టుకునేందుకు "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడే & అక్కడ ఏమి ఉన్నది అదే" అను పద్ధతిలో పబ్లిక్ ఈవేలం ద్వారా ఆన్‌లైన్‌లో విక్రయించబడుతుంది.

రుణగ్రహీత / సహరుణగ్రహీత/ గ్యారంటీ దారుల/ తనఖాదారులపేర్లు	13(2) డిమాండ్ నోటీసు తేది & బకాయి మొత్తం	స్వాధీనం చేసుకున్న తేది	స్థిరాస్తి వివరములు	ధరావత్తు చెల్లింపు బ్యాంకు ఖాతా వివరాలు	ఈవేలం తేది & సమయం	సంప్రదించాల్సిన వ్యక్తి & ఆస్తి తనిఖీ తేది
1) మదన్‌కుమార్ లక్ష్మణ్ తండ్రి లక్ష్మణ్, అరంబాకం, ఎగువమిట్ట, గుమ్మిడిపూండి, తిరువళ్ళూరు, తమిళనాడు - 601201 2) మదన్ ఆనంది భర్త మదన్‌కుమార్ లక్ష్మణ్, అరంబాకం, ఎగువమిట్ట, గుమ్మిడిపూండి, తిరువళ్ళూరు, తమిళనాడు - 601201 3) ఎస్.వివేక్ తండ్రి శ్రీధరన్ అరంబాకం, ఎగువమిట్ట, గుమ్మిడిపూండి, తిరువళ్ళూరు, తమిళనాడు - 601201	చెల్లించవలసిన బకాయి మొత్తం రూ.1,69,90,303/- - (ఒక కోటి అరవై తొమ్మిది లక్షల తొంబై వేల మూడు వందల మూడు రూపాయలు మాత్రమే) + తదుపరి వడ్డీ + ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క రుణ ఖాతా నెం. SLRPTTF2103020002 క్రింద గల బకాయి డిమాండ్ నోటీసు తేది: 03.09.2022	20.01.2025 భౌతిక స్వాధీనం బాకీల్లు రుణభారాలు తెలియవు	శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా, గూడూరు రిజిస్ట్రేషన్ జిల్లా, సూళ్లూరుపేట సబ్ జిల్లా, సూళ్లూరుపేట మండలం, కోటపోలూరు గ్రామ పంచాయతీ మరియు గ్రామ రెవెన్యూ [illegible] 16కు తూర్పు వైపు: **ఐటం నెం.1:-** పట్టానెం.1165, పెద్ద సర్వేనెం.348/3, 349/2 & 2 రీసు 354/1బిలో ఎ.1.48 సెంట్లు లేదా 0.584 హెక్టార్ల భూమిని మార్పు చేసి కోటపోలూరు గ్రామ పంచాయతీ వారిచే ఎల్.పి.నెం.6/2009 తేది: 24.09.2009 గా అప్రూవల్ పొంది [illegible] ప్లాట్ నెం.1 యొక్క కొలతలు: ఉత్తరం నుండి దక్షిణం: తూర్పు వైపు: 41.25అ. లేదా 12.573 మీ. పడమర వైపు: 45.25అ. లేదా 13.792 తూర్పు నుండి పడమర: దక్షిణం వైపు: 51.25 అ. లేదా 15.621 మీ. ఉత్తరం వైపు: 47.25అ. లేదా 14.401 మీ. వీటి మొత్తం విస్తీర్ణం 2122 చ.అ. లేదా 235.88 చ.గ. లేదా 197.11 చ.మీ. లేదా 29 అంకణములు 35 చ.అ. స్థలం **ఐటం నెం.2:-** పట్టా నెం.1510, పెద్ద సర్వేనెం.348/2బిలో ఎ.0.96 సెంట్లు మరియు సర్వేనెం.349/2&2 లో ఎ.0.06 సెంట్లు వీటి మొత్తం విస్తీర్ణం ఎ.1.02 సెంట్లు మరియు ఇందులోని ప్లాట్ కొలతలు: ఉత్తరం నుండి దక్షిణం: తూర్పు వైపు: 2 1/2 అ. లేదా 0.762 మీ.తూర్పు నుండి పడమర: దక్షిణం వైపు: 113 3/4అ. లేదా 34.671మీ. ఉత్తరం వైపు: 113 3/4అ. లేదా 34.671మీ. వీటి మొత్తం విస్తీర్ణం 142.1875 చ.అ. లేదా 15.80 చ.గ. లేదా 13.208 చ.మీ. లేదా 1 అంకణము 70.1875చ.అ. స్థలం పై తెలిపిన రెండు ఐటం నెం.1 & 2 యొక్క పూర్తి విస్తీర్ణం 2264.19 చ.అ. లేదా 251.57 చ.గ. లేదా 210.318 చ.మీ. లేదా 31 అంకణములు 32.19 చ.అ. స్థలం మరియు ఇందున నిర్మించిన ఆర్.సి.సి. బిల్డింగ్ కు హద్దులు: తూర్పు: ప్లాట్ నెం.2కులోని ఖాళీ భూమి & దారి, పడమర: ఎన్‌హెచ్ 16 రోడ్డు ఉత్తరం: [illegible] గేట్, దక్షిణం: ప్లాట్ నెం.2 & 22 (ఖాళీ భూమి) పైన తెలిపిన రెండు ఐటం నెం.1 & 2 యొక్క పూర్తి విస్తీర్ణం 2264.19 చ.అ. లేదా 251.57 చ.గ. లేదా 210.318 చ.మీ. లేదా 31 అంకణములు 32.19 చ.అ. స్థలం [illegible] గ్రౌండ్ ఫ్లోర్, ఫస్ట్ ఫ్లోర్, సెకండ్ ఫ్లోర్‌లో ఒక్కొక్క ఫ్లోర్ యొక్క విస్తీర్ణం 1800 చ.అ. మరియు మూడవ & నాల్గవ అంతస్తులు ఒక్కొక్క ఫ్లోర్ విస్తీర్ణం 500 చ.అ. మరియు ఇందుకు [illegible] 1.5 టన్నుల ఏసీ - 16 సామానులు 62.5 కె.వి. జనరేటర్, [illegible] 3 బోరు బావులు, 1/2 హెచ్.పి మోటార్లు-2 **రిజర్వు ధర : రూ.1,58,09,580/-** **ధరావత్తు మొత్తం : రూ.15,80,958/-** **బిడ్ ఇంక్రిమెంటు : రూ.50,000/- & ఆపై గుణకాలలో** **ధరావత్తు సమర్పణకు ఆఖరు తేది : 13.08.2025 ఉ.10గంIIల నుండి సా.5.గంIIల లోపు**	"శ్రీరామ్‌ఫైనాన్స్ లిమిటెడ్" బ్యాంక్ పేరు: యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, శాఖ: బాంద్రా కుర్లా కాంప్లెక్స్, ముంబయి - 400710, ఖాతానెం. 230010200 005265, IFSC Code : UTIB 0000230	14.08.2025 ఉ.11గంIIల నుండి మ.1.00గంIIల వరకు	శ్రీ వి.శ్రీనివాసులు, సెల్: 7013073475 శ్రీ ఎస్.వి.సుబ్బయ్య సెల్:87909 64446, కస్టమర్‌కేర్ నెంబరు : 022-40081572 ఆస్తుల పరిశీలన తేది : 06.08.2025 ఉ.11గంIIల నుండి సా.5.00 గంIIల మధ్య కస్టమర్‌కేర్ నెంబరు : 022-40081572 ఆస్తుల పరిశీలన తేది : 06.08.2025 ఉ.11గంIIల నుండి సా.5.00 గంIIల మధ్య

రుణగ్రహీతలు/ తనఖాదారులు/ గ్యారంటీదారులకు ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా పైన తెలిపిన బకాయి మొత్తమును వడ్డీతోపాటు ఖర్చులతో కలిపి ఇ-వేలము తేదికి ముందు అనగా **14.08.2025** లోపు చెల్లించవలెను. లేనిచో ఆస్తిని వేలం ద్వారా విక్రయించి బకాయిని వడ్డీ మరియు ఖర్చులతో రాబట్టుకొనబడును. ఆసక్తి గల బిడ్డర్లు లాగిన్ ఐడి & పాస్‌వర్డ్ ఏర్పాటు చేయడంలో, బిడ్ సమర్పణలో, ఈ బిడ్డింగ్ ప్రక్రియలో సహాయం కొరకు **మెస్సర్స్ శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా లిమిటెడ్, అనద్‌ఖాన్, సెల్: 7128695102, గౌరవ్ సంజూద్రి, సెల్: 98339229415** గౌరవ్ సంజూద్రి ఈమెయిల్ **<gaurav.s@samil.in>** మరియు ఆస్తి సంబంధిత వివరాలకై **అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, శ్రీ వి.శ్రీనివాసులు సెల్: +91 7013073475** సంప్రదించగలరు. అధీకృత అధికారి ఏ బిడ్డు అయినా లేక అన్ని బిడ్లను ఏ కారణము తెలుపకనే తిరస్కరించుటకు అధికారము కలిగి వున్నారు. ఆన్‌లైన్ వేలము టెండరు సమర్పణ/ బిడ్ ఫారం కొరకు/ టెండరు ఓపెన్ రియు వేలము కొరకు వెబ్‌సైట్ **https://eauctions.Samil.in/home**ను చూడగలరు. పూర్తి నియమ నిబంధనల కొరకు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వెబ్‌సైట్‌లో తెలుపబడిన లింకు **https://www.shriramfinance.in/auction** ను చూడగలరు.

ప్రదేశము: సూళ్లూరుపేట.తేది:11.07.2025

సం// అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

బీ ఫార్మసీ సెమిస్టర్ ఫలితాల విడుదల

తిరుపతి(మహిళా వర్సిటీ), న్యూస్‌టుడే: శ్రీపద్మావతి మహిళా వర్సిటీలో ఈ నెల మొదటి వారంలో నిర్వహించిన బీ ఫార్మసీ నాలుగో సంవత్సరం ద్వితీయ సెమిస్టర్ ఫలితాలను శుక్రవారం విడుదల చేశారు. ఫలితాలను వర్సిటీ వెబ్‌సైట్‌లో పరిశీలించాలని పరీక్షల కార్యాలయం అధికారులు తెలిపారు.

భక్తులు పోగొట్టుకున్న ఆభరణాల అప్పగింత

భక్తుడికి బంగారు గొలుసు అప్పగిస్తున్న రాంభగీచా మేనేజర్ కామరాజు, ఓఎస్‌వో పీజీ సురేష్ తదితరులు

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారి భక్తులు పలు అతిథిగృహాల్లో పోగొట్టుకున్న, మరిచిపోయిన బంగారు వస్తువులను తితిదే అధికారులు వారికి శుక్రవారం అప్పగించారు. స్థానిక రాంభగీచా అతిథిగృహంలో విజయనగరానికి చెందిన మాలేడా బ్రహ్మం గదిని పొందారు. శ్రీవారి దర్శనానంతరం రూ.3.20 లక్షల బంగారు గొలుసును గదిలో మరచిపోయి వెళ్లారు. గది శుభ్రం చేసే సిబ్బంది గుర్తించి అధికారుల దృష్టికి తీసుకెళ్లగా వారు భక్తుడికి తెలిపారు. తితిదే మేనేజర్ కామరాజు, ఓఎస్‌వో పీజీ సురేష్ భద్రతా సిబ్బంది సమక్షంలో భక్తుడికి సొత్తు అందజేశారు.

◆ వకుళమాత అతిథిగృహంలో పల్నాడు జిల్లా వెల్లటూరుకు చెందిన బి.సుధాకర్ కుటుంబసభ్యులతో కలిసి ఈ నెల 10న గదిని అద్దెకు తీసుకున్నారు. గదిలో బంగారు ఉంగరం మరిచిపోగా పారిశుద్ధ్య సిబ్బంది గుర్తించి అతిథి గృహం సూపరింటెండెంట్లు శ్రీరామ్, శ్రీనివాసులుకు తెలిపారు. వెంటనే వారు భక్తుడికి తెలిపి కార్యాలయంలో ఉంగరాన్ని అప్పగించారు.

విద్యుదాఘాతంతో యూపీ వాసి మృతి

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: నాయుడుపేట మండలంలోని మేనకూరు సెజ్ పరిధిలోని గ్రీన్ ల్యామ్ కంపెనీలో హెల్పర్‌గా పనిచేస్తున్న ఉత్తరప్రదేశ్‌కు చెందిన జి.పశ్వాన్(27) గురువారం రాత్రి విద్యుదాఘాతంతో మృతి చెందాడు. పోలీసుల కథనం మేరకు.. గ్రీన్ ల్యామ్ కంపెనీలో ఆరు నెలలుగా పశ్వాన్ అతని సోదరుడు రోహిత్‌లు పనిచేస్తున్నారు. గురువారం రాత్రి 11.30 గంటల సమయంలో పశ్వాన్ విధులు ముగించుకుని స్థానిక కోనేటిరాజుపాలెం సమీప డార్మెంటరీకి చేరుకున్నాడు. అక్కడ ప్రమాదవశాత్తూ విద్యుదాఘాతానికి గురవడంతో తోటి కార్మికులు హుటాహుటిన సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించగా.. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. పోలీసులు ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. మృతదేహానికి పోస్టుమార్టం చేసి కుటుంబ సభ్యులకు అప్పగించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

చికెన్ ధరలు

వెన్‌కాబ్ (కిలో రూ.ల్లో)	
బ్రాయిలర్ (రైతు ధర)	98
రిటైల్	120
లేయర్	112
బ్రాయిలర్	174
బ్రాయిలర్ స్కిన్ లెస్	198
లేయర్ మాంసం	190

EENADU Classifieds

HEALTH & CARE

శ్రీ విష్ణు దస్తపిల్లం హాస్పిటల్: Dr. K. శ్రీధర్ గారిచే షుగర్ పేషంట్ల & దస్తపిల్లం వైద్యనిపుణులు 24x7 ఎమర్జెన్సీ సేవలు లభించును. మనోహర్ హాస్పిటల్ ప్రక్కన, శెట్టి & శెట్టి కాంప్, తిరుపతి. ✆ 63005 53359.

REAL ESTATE

FLAT FOR SALE

GENERAL

తిరుపతి లో కరకంబాడి రోడ్డులోని గెస్ట్ లైన్ డేస్ హోటల్ వెనుక, రాజేశ్వరి అపార్ట్ మెంట్ నందు ఫ్లాట్ నెం: 101, 2500 Sft, ఫుల్ ఫర్నిష్డ్, అమ్మకమునకు కలదు. Cont: 9845458960, 9440310989.

తిరుపతిలో మార్క్ అపార్ట్ మెంట్, H బ్లాక్, D.No: 507 లోని 3BHK అపార్ట్ మెంట్ అమ్మకానికి కలదు. విశాలమైన గదులు, పార్కింగ్, బాల్కనీ, 24 గంటల భద్రత కలదు. Cont: 9000890991.

PLOT FOR SALE

GENERAL

తిరుపతి ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ దగ్గర TCL కంపెనీ ఎదురుగా ఇండ్ల నిర్మాణానికి అనువైన అన్ని వసతులతో TUDA అప్రూవ్డ్ ప్లాట్స్ తక్కువ ధరకు కలవు. ✆ 82470 75857, 94943 92069.

అతి తక్కువ ధరల్లో, 46 సెంట్ల ఖాళీ స్థలం / డిటిసిపి అప్రూవ్డ్, స్పాట్ రిజిస్ట్రేషన్ ప్లాట్లు కొరకు: 91145 61456.

తిరుపతి CITY URBAN లొకేషన్ గల రేణిగుంట రూరల్ ఇంటర్నేషనల్ కాలేజ్ ప్రక్కన, శ్రీనివాస మంగాపురం దగ్గర నారాయణ కాలేజ్ ఎదురుగా, C. రామాపురం, తిరుపతి, తిమ్మినాయుడుపాలెం మరియు వేర్ల, IIT& IISERలకు సమీపాన KOBAKA వద్ద 3 Star Resortతో TUDA అప్రూవ్డ్ Layouts నందు Open Plots సేల్స్ కలవు. Contact: ✆ 95055 02346.

తిరుపతి airport పరిసర ప్రాంతంలో, పెట్రోల్ బంకు ఎదురుగా, TCL కి అతి దగ్గరలో పరిశ్రమల నందు ఉన్న ఫైనల్ అప్రూవల్ ప్లాట్ అంకణం 42,000/- మాత్రమే. Cont: 80997 85333.

COMMERCIAL SPACE FOR SALE

GENERAL

3.50 Lakhs Getting per Month Rental on 15 Nos-2BHK Flats & 30 Bedrooms New Standalone Service / Homestay Apartment for Sale in Tirupati Town, Opp to Taj Hotel, Price : 7.5 Cr : ✆ 83286 57882, 91820 74441, 94401 80840.

LEASE/ RENT

GENERAL

తిరుపతి - శ్రీరామనగర్లో, 1170 sft, గ్రౌండ్ ఫ్లోర్, ఆఫీసు/ SPA/ ఏజెన్సీ/ స్టోర్స్‌లకు అనువుగా ఉంటుంది. Opp: సెలా హాస్పిటల్. Cont: ✆ 91002 98051. Available from Oct-2025.

JOBS

Wanted Electronic goods procurement executives from all Electronic stores for the locations. Ph: 91333 99257, 97033 33378.

Wanted for primary Teachers (Subject: English, Science & Telugu), depends upon skills, attractive salary. Contact: 77318 09480.

WANTED TEACHERS Reputed School in Renigunta seeking Passionate and Dedicated Teachers for High School (Maths, Physics, Social & P.E.T. Female) Cont: ✆ 79956 57405.

WANTED MARKETING Executives to Promote Olympiad Exams in Schools, Salary: 20K to 30K Qua: Degree + English Fluency. ✆ 94406 53530.

తిరుపతి, MRపల్లి, పద్మావతి నగర్‌లో D.No: 23-1-102/16 నెంబర్‌లోని బాలాజీ హాస్పిటల్ నందు పనిచేయుటకు ఆయాలు కావలెను. జీతం: 16,000/-. ✆ 89776 07644.

Study Power (Education Loans) నందు పనిచేయుటకు Staff మరియు కమీషన్ Based Agents కావలెను. ✆ 8978066698.

ప్రముఖ, ప్రతిష్ఠాత్మక కంపెనీలో Team leaders గా చిత్తూరు, తిరుపతి, మదనపల్లెలో పనిచేయుటకు M/F కావలెను. Part/Full Time. Qual: Degree, MBA, MCA etc. Cell: 94403 51657.

తిరుపతి, చిత్తూరు మరియు కడప జిల్లాలో Medical Equipment సేల్స్ చేయుటకు సేల్స్ పర్సన్ (M) కావలెను. జీతం: 20-25K + TA, DA. సంప్రదించండి 83286 75684.

B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే
అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు
వివరాలకు..
80085 13290

మీ చిన్నారులకు పుట్టిన రోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి
B/W: రూ. 600
Colour: రూ. 800
ప్రకటనలపై 5% GST వర్తించును

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఎటువంటి సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తలను బ్లాక్‌లిస్టులో ఉంచే మరియు/ లేదా ఇతర తగు చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.